

యువత సివిల్ ర్యాంకర్లను ఆదర్శంగా తీసుకోవాలి మెయిన్‌లో...


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 22 ఏప్రిల్, 2024 | పేజీలు : 03


# గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

**5 కిలోల గంజాయి స్వాధీనం**
**గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరిపితే పిడి యాక్ట్ నమోదు చేస్తాం**
**ఎస్‌పి అఖిల్ మహజన్**



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఈ నేపథ్యంలో ఎస్ పి మాట్లాడారు.ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వికాస్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మైనర్ల ద్వారా ఒడిశా రాష్ట్రం నుండి 5 కిలోల గంజాయిని తెప్పించి జగదల్పూర్ లో కలుసుకొని ఆ గంజాయితో సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో గంజాయికి అలవాటు పడిన వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్మి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో జగధల్పూర్ నుండి ట్రావెల్స్ బస్సు ద్వారా కరీంనగర్ కి అక్కడ నుండి బస్సులో వేములవాడకు వచ్చి వేములవాడ చింతలతానా శివారుకి వస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకి చింతల తానా శివారు ఆర్టీసీబస్ డిపో దగ్గర లో ఆ ముగ్గురిని వేములవాడ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని వారిని విచారించగా వికాస్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మైనర్ వ్యక్తుల ద్వారా గంజాయిని జగదల్ పూర్ కి తెప్పించి అక్కడి నుండి ముగ్గురూ కలిసి వేములవాడ వచ్చి ఇక్కడ వివిధ ప్రాంతాల్లో గంజాయికి అలవాటు పడిన వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్ముతామని చెప్పాగా వారి వద్ద నుండి 5 కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకొని అరెస్టుచేసి ఈ రోజు రిమాండ్ కి తరలించడం జరిగింది అని ఎస్‌పి తెలిపారు. గంజాయి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన ఐడి పార్టీ కానిస్టేబుల్స్ సమీ, గోపాల్, శ్రీనివాస్, ఎస్ఐ అంజయ్య, సీఐ శ్రీనివాస్ లను ఎస్ పి అభినందించి రివార్డ్ లు అందించారు. జిల్లాలో గంజాయి, మతు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఈ సంవత్సరం జిల్లాలో అక్రమ గంజాయి కి సంబంధించిన 14 కేసులు నమోదు చేసి 39 మందిని అరెస్ట్ చేసి సుమారుగా ఐదు కిలోల గంజాయి స్వాధీనం చేయడం జరిగిందని, తరచుగా జిల్లాలో అక్రమ గంజాయి రవాణాకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని. ఎస్ పి. హెచ్చరించారు.గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం అందివ్వండి. దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తుని నెట్టేసుకుంటున్నారని, అట్టి యువత భవిష్యత్ కాపాడే బాధ్యత మన అందరిపై ఉన్నదని,జిల్లా పరిధిలో గంజాయి మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం మెసేజ్ యూవర్ ఎస్పీ నెంబర్ 6303922572 కు లేదా డయల్100 కి సమాచారం అందించి, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యంమై గంజాయి రహిత జిల్లాగా మార్చాలని జిల్లా ఎస్ పి పిలుపునిచ్చారు.వేములవాడ ఇంచార్జ్ సిరిసిల్ల డీ ఎస్ పి చంద్రశేఖర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ అంజయ్య, సిబ్బంది ఉన్నారు.

## మేడే వేడుకలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/నిర్మల్/అదిలాబాద్ :** సిపిఐ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మేడే వేడుకలను జయప్రదం చేయాలని కోరారు.1886 అమెరికా దేశంలో చికాగో నగరంలో జరిగిన పోరాటం 8 గంటల పని కావాలని బానిసత్వంలోని విముక్తి కావాలని బయటపడటానికి పోరాటంలో అసలు బాసిన కార్మికులు వేలాది మంది అమరులైన త్యాగ ఫలితంగానే నేడు కార్మికుల ఫలితాలు అందుకే ప్రపంచంలోనే అన్ని గ్రామ గ్రామాల్లో జరుపుకునే ఎర్రజెండా కార్యక్రమం ఒకటే అని దీన్ని అన్ని వర్గాల వారు రైతులు కార్మికులు ఉద్యోగస్తులు సైతం జరుపుకునే పండగ మేడే అని మేడే పోరాట ఫలితంగా దేశములో ఐఏఎస్ అయినా ఐపీఎస్ అయినా పోలీసులైన టీచర్లైన బ్యాంకు ఉద్యోగులైన ఏ ప్రభుత్వ రంగ సంస్థలైన యూనియన్ స్థాపించడ్డాయి అంటే మేడే ఫలితంగానే ప్రపంచంలో సంగాలు ఏర్పడ్డాయి వారి త్యాగాలు మరువలేని అన్ని వర్గాల హక్కుల కొరకు పోరాడిన అమరవీరులకు మే ఒకటి నాడు ఒక వంద 38 ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటల రాములు ఎస్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు సిపిఐ సీనియర్ నాయకులు కట్ట కృష్ణ స్వామి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు గెడం పొచ్చరం సంతోష్ కామెడీ సుభాష్ లచ్చారాం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు



వివరాలు మెయిన్‌లో...

## ఉచిత మానసిక వైద్య శిబిరానికి స్పందన




3 లో

## కార్మికచట్టాల పునరుద్ధరణకు బిజెపిని ఓడిద్దాం




వివరాలు మెయిన్‌లో...

## జిపి కార్మికుల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం ముకుందలాల్ భవన్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ హాజరై మాట్లాడారు. కార్మికులపై వేదింపులు, అక్రమ తొలగింపులు అరికట్టాలని, జీవో నెంబర్ 51 ప్రకారం 9500 వేతనాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ కొన్ని గ్రామ పంచాయతీలలో కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తూ శ్రమదోపిడీకి గురిచేస్తున్నారని, కార్మికులకు ఇవ్వాల్సిన కనీస భద్రత పరికరాలు, చేతులకు గ్లౌజులు, కాళ్లకు బూట్లు, రెండు జతల బట్టలు, సబ్బులు, కొబ్బరి నూనె తదితర పరికరాలు ఇవ్వాలని జీవోలు వచ్చినప్పటికీ వాటిని అమలు చేయడంలో మండల స్థాయి అధికారులు, స్పెషల్ ఆఫీర్లు వైఫల్యం చెందారన్నారు. ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా మంత్రి పొన్నం వివాహ వార్షికోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంజులల వివాహ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ముఖ్య అతిధిగా హాజరై డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ కుమార్ నేతతో కలిసి కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా జడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ అందరినీ ఆప్యాయతగా పలకరించే మంచి మనసున్న ఈ దంపతులు భగవంతుని ఆశీస్సులతో కలకాలం నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. పోటు మల్లారెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి, కవ్వంపల్లి సంజీవ్, బుర్ర శ్రీనివాస్, బెజ్జంకి అంజయ్య, జిల్లెల్ల రమేష్, పోతార్ల శివాంజనేయులు, గూళ్ల రాజు, చౌదరి మొండయ్య తదితరులున్నారు.

## ఉమెన్‌రైట్స్ జిల్లా వైస్‌చైర్మన్‌గా సుభాష్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ఉమెన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ గా పల్లి సుభాష్ ని నియమించినట్లు హ్యూమన్ రెడ్ స్టేట్స్ సెక్రెటరీ సయ్యద్ హైదర్ తెలిపారు.ఈ మెరకు ఆదివారం కార్యాలయంలో మీ నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాదిక్ జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రఘును పరామర్శించిన మర్కజి ఇంతే జామీ కమిటీ అధ్యక్షుడు

**ప్రజాపక్షం / మెట్‌పల్లి :** నిత్యసాయి ఆసుపత్రి మైద్యులు డాక్టార్ రఘు తండ్రి చిట్నేని కిషన్ రావు ఇటీవల స్వర్గస్తులయ్యారు ఇందులో భాగంగా ఆదివారం మెట్ పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా, ఉపాధ్యక్షులు మిర్జా ఫరూక్ అలీ బేగ్, కమిటీ సభ్యులు డాక్టార్ రఘు ను పరామర్మించి ఓదార్చారు. వారి వెంట తదితరులు నాయుకులున్నారు

# ఉచిత ఆయుర్వేద హెల్త్ క్యాంప్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** పట్టణంలోని ఆదర్శనగర్‌లో ఆదివారం ఉచిత ఆయుర్వేద హెల్త్ క్యాంపును యండి అలీముద్దీన్ తల్లి జ్ఞాపకార్తం ఈ సేవ చేసినట్లు పేర్కొన్నారు.ప్రజలందరికీ ఉచిత ఆయుర్వేద మందులు అందించినట్లు పేర్కొన్నారు. ఇందులో వైద్యులు రాము, అఫ్రోజ్ మీర్జ, ఇమ్రాన్, శేఖర్, దిలీప్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/గంగాధర :** మండలంలోని మధురానగర్ గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల జాతర సంధర్భంగా ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. మధురానగర్ గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల కేంద్రంలో జరిగిన ఓ వివాహ కార్యక్రమాన్ని హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.

## చైర్మెన్ పదవులు మార్చుతూ ఆలయనిర్మాణం జరిగేనా..?

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయ పునర్నిమాణం విషయంలో కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా వ్యవహరించడం శోచనీయంగా మారింది.దీంతో మండల ప్రజలు ఆగమాగం అవుతున్నారు.కాగా ఆదివారం రోజున గుడివద్ద నూతన కార్యవర్గం ఏర్పాటు చేద్దామని ప్రతి కమ్యూనిటి తరపున సమావేశం నిర్వహించి కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.వాస్తవంగా రెండేళ్ళ పాటుగా నూతన కార్యవర్గం కొనసాగుతుంది.కాని ఆరునెలలు కూడ గడవక ముందే మళ్ళీ మీటింగ్‌లు పెట్టి కొత్తగా వ్యవహరించనున్నారు.ఇదే విషయమై కొత్తగా ఎన్నికైన వేణుగోపాలస్వామి గుడి చైర్మెన్‌నుసర్పంచ్ సమక్షంలో ఎన్నికయ్యారు.అంతకు ముందున్న కార్యవర్గ సభ్యులను రమ్మని ఆహ్వానించగా రాలేదని గ్రామస్థుడు ముత్యాలప్రభాకర్‌రెడ్డి అన్నారు.గ్రామస్థులమంతా ఐక్యంగా పని చేస్తామని అందరు కలిసికట్టుగా పని చేస్తేనే ఆలయపునర్నిమానం ప్రారంభం జరుగుతుందని చెప్పారు.కులవివక్షకు తావులేదని కొంతమంది గుడిపై అసత్యపు ప్రచారాలను చేస్తున్నారని మీడియాతో వెల్లడించారు.కమిటికి వచ్చి సమస్యలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా రాజకీయంగా పులిమిరంగు పూస్తున్నారని ప్రశ్నిస్తే కులం పేరుతీసుకుని బెదిరింపు చర్యలకు పూనుకుంటున్నారని సోషల్‌మీడియాలో రాయటం ఏంటని ప్రభాకర్‌రెడ్డి ఈవ్యాఖ్యలను ఖండించారు.జితెందర్ పాలకవర్గం ముప్పైలక్షల కాంట్రిబ్యూషన్ కట్టి ఆలయనిర్మాణాన్ని చేపడతామని స్పష్టం చేశారు. లేదంటే పెట్టిన డబ్బులు గోవిందహారి చెప్పడం గమనార్హం.

## ఆరు గ్యారంటీల అమలలో కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి ఏదీ?



**ప్రజాపక్షం/శంకరపట్నం :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదని తేలిపోయిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి అన్నారు. అబద్దాల హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వెంకట్ రెడ్డి మాట్లాడారు. ఇచ్చిన హామలు అమలు చేయకుండా ప్రజల్లో ఏ మొఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. అమలు కాని హామీలతో మోసం చేసిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బిజెపి మోదీ ప్రభుత్వం పనితీరుపై ప్రజానీకం విశ్వాసంతో ఉందని, బండి సంజయ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు అనేక హామీలు అమలు చేస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ పార్టీ చేతులెత్తేసిందని, మరో వైపు పదేళ్లలో బిఆర్ఎస్ దుర్మార్గపు పాలనను చీత్కరిస్తూ ఈ రెండు పార్టీలకు ఓట్లు వేయడం దండగలా ప్రజలు భావిస్తున్నారన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాయకులు దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్, బిజిలి సారయ్య, పెసరి వీర అర్జున్, రాసమల్ల శ్రీనివాస్, కాంతాళ రాజిరెడ్డి, పల్లె శివారెడ్డి, బుద్ధ సాయికుమార్, రాజేందర్, గొల్లపల్లి గోపి, కుమారస్వామి, చెరుకు శివకుమార్, పాల్గొన్నారు.

## సివిల్ ర్యాంకర్‌కు టిఎన్‌జిఒల సన్మానం



**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన సాయికిరణ్ ఆల్ ఇండియా యుపిపిఎస్‌సి సివిల్ సర్వీస్‌లో 27వ ర్యాంకు సాధించినందుకు గాను టిఎన్జీవోస్ జిల్లా శాఖ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర ఆడిట్ డైరెక్టర్ మర్తినేని వెంకటేశ్వర్‌రావు తో పాటు టిఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌ల చేతుల మీదుగా సాయికిరణ్‌కు పూల బొకే శాలువాతో సత్కరించారు. సంధర్బంగా వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ భవిష్యత్తుల్లో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ కన్నతల్లిదండ్రులకు, ఉన్న ఊరికి పేరు తెచ్చే విధంగా పనిచేయాలని కోరారు. పేద మద్య తరగతి కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలకోర్చి ఇష్టపడి చదువుతూ సివిల్స్‌లో 27వ ర్యాంకు సాధించిన సాయికిరణ్‌ను అభినందిస్తూ ఆయన స్పూర్తితో యువత చదువులో రాణించాలని ఆకాంక్షించారు. టీఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఎటువంటి స్పూర్తి లేకుండా, మద్యతరగతి కుటుంబంలో జన్మించి కష్టపడి సాధన చేసి యూపిపిఎస్‌సిలో సాయికిరణ్ 27వ ర్యాంకు సాధించడం మామూలు విషయం కాదని, ఆయను ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదువుకోవాలన్నారు. భవిష్యత్తులో సాయికిరణ్ కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో స్టేట్ ఆడిట్ డిప్యూటీ డైరెక్టర్ పోరిక రాము, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, భువనగిరి డిప్యూటీ డైరెక్టర్లు రాజ్ కుమార్, శరత్ చంద్ర, నూతన కంటి వెంకట్, వెంకన్న, కృపాకర్‌రావు, టీఎన్జీవోల నాయకులు ముప్పిడి కిరణ్ కుమార్, సర్దార్ హర్మీందర్‌సింగ్, ఏవి రాజేశ్వర్‌రావు, సిహెచ్ జోయల్, అల్లె శ్రీనివాస్, లక్ష్మి కాంతయ్య, పవన్ కుమార్, రవి బాబు, వంశీ, శంకర్, మునిబాబు తదితరులున్నారు.

## కడుపునొప్పి భరించలేక యువకుని ఆత్మహత్య



**ప్రజాపక్షం/ దహేగాం/ పెంచికల్ పేట్ :** దహేగాం మండలంలోని పెసర కుంట గ్రామానికి చెందిన జుమ్మిడి కిరణ్ (27) అనే యువకుడు గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఎన్ని ఆసుపత్రులు తిరిగిన వ్యాధి నయం కాకపోవడంతో శనివారం ఉదయం గ్రామ సమీపంలో వాగు వద్దకు వెళ్లి పురుగుల మందు సేవించాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. మృతుని అన్న రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాజు తెలిపారు.

## వైభవంగా హనుమాన్ ఇరుముడి శోభాయాత్ర

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండల కేంద్రంలో హనుమాన్ దీక్ష మాలాధారణ స్వీకరించిన స్వాములు ఆదివారం ఇరుముడి శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక హనుమాన్ ఆలయం నుండి నెత్తిన ఇరుముడి ఎత్తుకుని మహిళల మంగళహారతుల మధ్య, స్వాముల నృత్యాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర చేపట్టి వాల్గొండ గ్రామంలోని పవిత్ర గోదావరి నదీ తీరాన ఉన్న హనుమాన్ దీక్ష పీఠాన్ని ఇరుముడిని చేర్చి మొక్కులు చెల్లించారు.

ఘనంగా వీర హనుమాన్ విజయ యాత్ర..

మల్లాపూర్ మండల వ్యాప్తంగా నిర్వహించిన వీర హనుమాన్ విజయ యాత్ర వైభవంగా కొనసాగింది. మండలంలోని ఆయా గ్రామాలలోని హనుమాన్ దీక్ష స్వాములు, హిందు బాంధవులు ప్రజా ప్రతినిధులు, వీర హనుమాన్ విజయ యాత్రలో పాల్గొని విజయవంతం చేశారు. స్థానిక హనుమాన్ ఆలయం నుండి వీధుల గుండా విజయ యాత్ర చేపట్టగా, పెద్ద ఎత్తున భక్తులు హజరయ్యారు. జైశ్రీరాం నినాదాలతో విజయయాత్ర మారుమ్రోగింది. కార్యక్రమంలో హనుమాన్ దీక్షాపరులు, ప్రజా ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త శారద ఆధ్వర్యంలో అంగన్వాడీ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గంగ లక్ష్మి హజరాయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలో చేర్పిస్తే పూర్వ ప్రాథమిక విద్య గురించి చెప్పడం జరుగుతుందని, స్వేచ్ఛ ఆట పాటలతో కూడిన విద్యను చిన్నారులకు అందించడం జరుగుతుందని, అలాగే పిల్లలకు విలువైన పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు గీతాంజలి, అంగన్వాడీ ఆయా అంజవ్వ, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో బోర్‌వెల్‌కు మరమ్మతులు చేసుకున్న కాలనీ వాసులు

ప్రజాపక్షం/కాసిపేట : దేవాపూర్ గ్రామ పంచాయతీ లోని 1వ వార్డ్ అచ్యుత్ రావు గూడెంలో త్రాగు నీరు బోర్ వెల్ ప్లాట్ ఫామ్ చెడిపోయి మూడు సంవత్సరాలు అవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. బోర్ వెల్ చెడిపోవడంతో తాగు నీటికి ఇబ్బంది అవుతున్న విషయం గ్రామ పంచాయితీ సెక్రటరీకి ఎన్ని సార్లు తెలిపిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు. బోర్ వెల్ ప్లాట్ ఫామ్ మొత్తం చెడిపోయి చుట్టూ నీళ్లు నిలిచి మురికి నీరు బోర్‌లోకి ప్రవేశించడంతో తాగు నీరు కాలుష్యం అవుతుందని, నీరు తాగిన ప్రజలు అనారోగ్యాలకు గురవుతుండటంతో కాలనీ వాసులు అందరూ కలిసి స్వంత ఖర్చులతో బోర్ వెల్ ప్లాట్ ఫాం నిర్మించడం జరిగింది. బోర్ వెల్ మరమత్తులకు కాలనీకి చెందిన కడప కృష్ణ, కడప శేఖర్, కడప జంగు, పెంద్రం సుధాకర్, కనక జంగు,సెడ్మక సోము, కొట్నాక మారుతి, మడవి దశరథ్, ఆత్రం జంగు, సీడం తిరుపతి, కోవ రాకేష్, కోవ మానిక్ రావు తదితరులు సహకరించారు.

## సెల్ ఫోన్ పోతే ఫిర్యాదు చేయండి

ప్రజాపక్షం / కాగజ్ నగర్ రూరల్ : మొబైల్ ఫోన్ చోరీకి గురైనా, పోయినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఈస్గాం ఎస్ఐ రామన్ కుమార్ సూచించారు. సిఇఐఆర్ టెక్నాలజీ ద్వారా తిరిగి మొబైల్ ఫోన్ ఎక్కడ ఉందో గుర్తించవచ్చని తెలిపారు. ఆదివారం పోగొట్టుకున్న రెండు సెల్‌ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితులకు అప్పగించారు. ఈస్గాంకు చెందిన జిత్ మండల్, తుంగమడుగుకు చెందిన కంబాల రమేష్ అనే ఇద్దరు సెల్‌ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోయిన మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో కనిపెట్టి స్వాధీనం పరుచుకొని బాధితులకు అప్పగించామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలను సిఇఐఆర్‌లో నమోదు చేయాలన్నారు. తద్వారా ఫోన్‌ను పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మొబైల్ ఫోన్లు ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ నయీంను ఎస్ఐ అభినందించారు.

## రాగి పిండి ప్యాకెట్ల పంపిణీ

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్ నగర్ లోని సాయి స్వాస్థ్య ఉచిత ఆరోగ్య కేంద్రం లో ఆదివారం రాగి పిండి ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వాస్థ్య ఆరోగ్య కేంద్ర నిర్వాహకులు మాట్లాడుతూ కేంద్రానికి వచ్చిన వారికి సద్గురు మధుసూదన్ సాయి కానుకగా రాగి పౌడర్‌ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ రాగి పిండిని వేసవిలో రెండు నెలల పాటు అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. డాక్టర్ జాన్, మల్లేశం, పాపయ్య, లక్ష్మణ్, శివ, శ్రీలత పాల్గొన్నారు.

# కనుల పండువగా హనుమాన్ శోభాయాత్ర



ప్రజా పక్షం / ఆసిఫాబాద్ : హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ ప్రధాన వీధుల గుండా హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రలో ప్రముఖులు, హనుమాన్ దీక్ష స్వాములు, భక్తులు విశేషంగా పాల్గొనగా శోభాయాత్ర కనుల పండుగగా సాగింది. కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయం నుంచి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయ దీక్షా స్వాములు డిజె నృత్యాలతో శోభాయాత్రను అలరించారు. స్థానిక షిరిడి సాయి మందిరం వద్ద బిజెపి నాయకులు, జడ్‌పిటిసి ల ఫోరం జిల్లా అధ్యక్షులు అరిగెల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు కె.విశ్వ ప్రసాద్ రావు పూజలు చేసి టెంకాయ కొట్టి ఈ శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయి మందిరం అర్చకుడు సాయి శర్మ హనుమాన్ జయంతి విశిష్టతను వివరించారు. అనంతరం ఎంఎల్‌ఎ కోవ లక్ష్మి శోభాయాత్రలో పాల్గొని స్వామి వారికి కొబ్బరికాయ సమర్పించారు. శోభాయాత్ర సందర్భంగా భక్తులు ప్రముఖులు నృత్యాలతో భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. పట్టణంలోని ఆలయాల్లో పూజలు చేశారు. మహిళలు మంగళహారతులు శోభాయాత్రకు స్వాగతం పలికారు. పాత శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలు పంపిణీ చేశారు. ఎంపిపి అరిగెల మల్లికార్జున్ యాదవ్, మాజీ ఎంపిపి బాలేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు చిలివేరి వెంకన్న, బిజెపి నాయకులు విశాల్, కోట వెంకన్న తదితర ప్రముఖులు శోభాయాత్రలో నృత్యాలు చేసి ప్రోత్సహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుండా వెంకన్న, కోశాధికారి పిన్న వివేక్, కమిటీ ప్రముఖులు రాధాకృష్ణ చారి, ఎకరాల శ్రీనివాస్, వి. మధు, డాక్టర్ రమేష్ ,ప్రకాష్ గౌడ్, సుధాకర్ పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల వేళ బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్



ప్రజాపక్షం/గంగాధర : పార్లమెంటు ఎన్నికల వేళ బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్ తగిలింది. కరీంనగర్ జిల్లా గంగాధర మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో పార్టీలో చేరారు. గంగాధర మండలం మధురానగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు, వైస్ ఎంపిపి కంకణాల రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎంపిపి పడితెపల్లి కిషన్, చొప్పదండి మండల మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, మాజీ జడ్పిటిసి గునుకొండ బాబు, మాజీ వైస్ ఎంపిపి కర్ర బాపురెడ్డి, చిన్న ఆచంపల్లి సర్పంచ్ దోర్నాల హన్మంతరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు 100 మంది కాంగ్రెస్‌లో చేరారు. బిఆర్ఎస్‌లో కార్యకర్తలకు విలువ లేదని, పార్టీ కోసం పనిచేసిన వారిని నిర్లక్ష్యం చేసి ప్యారాషూట్ నాయకులకే ప్రాధాన్యత ఇచ్చారని నాయకులు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ విధానాలు నచ్చకనే రాజీనామా చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, అభివృద్ధిని కాంక్షించి కాంగ్రెస్‌లో చేరినట్లు నాయకులు తెలిపారు.

# ఉచిత మానసిక వైద్య శిబిరానికి స్పందన



ప్రజాపక్షం/కాగజ్ నగర్ : కాగజ్ నగర్ పట్టణంలోని ద్వారక నగర్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన మనస్విని శిబిరం (ఉచిత మానసిక వైద్య శిబిరాని)కి మంచి స్పందన వచ్చినట్లు శిబిరం నిర్వాహకులు తెలిపారు. మైండ్ మ్యాటర్స్ మంచిర్యాల్ న్యూరో సైకియాట్రి సెంటర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి మైండ్ మాటర్స్ మంచిర్యాల న్యూరో సైకియాట్రీ సెంటర్ ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ రవి వర్మ, డాక్టర్ సాయి లక్ష్మి పాల్గొని ఆల్కహాల్ ఇతర మత్తు పదార్థాల వ్యసనం మాన్పించుట, డిప్రెషన్, ఆందోళన, గుండెల్లో దడ, గుబులు, వివిధ రకాలైన తలనొప్పులు, తనలో తాను నువ్వుకోవటం, మాట్లాడుకోవటం, అనుమానాలు (స్కి జోఫ్రీనియా), చిన్న పిల్లలు అతిగా అల్లరి చెయ్యటం, సరిగా చదవక పోవటం, రాయలేక పోవటం, బుద్ధి మాంద్యం తదితర విషయాల్లో సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి వైద్యం అందించారు. ఈ సందర్భంగా మానసిక వైద్యులు మాట్లాడుతూ ఉచిత మానసిక వైద్య శిబిరానికి మంచి స్పందన రావడం సంతోషకరమని, ఎవరు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు.

## పూసాలలో ముగిసిన బొడ్రాయి వేడుకలు



ప్రజాపక్షం /సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పూసాలలో నాలుగు రోజులుగా జరిగినభూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి,పోచమ్మ తల్లి వేడుకలు ఆదివారం బైండ్ల వారు బొడ్రాయి ముందు పెద్దపట్నం వేసి గొర్రె పొట్టేలు గావు పట్టి వేడుకలు ముగించడం జరిగింది, అనంతరం పలువురు మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాల క్రితం చేసిన గ్రామ దేవత బొడ్రాయి ఇప్పుడు చేసుకోవడం చాలా సంతోషకరమని అన్నారు,గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు,ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి గుర్రాల మల్లేశం,కోట రంగారెడ్డి , పురం ప్రేమ్చందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, వలస నీలయ్య, పద్మాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, చిలుక సతీష్ ,పురం రమణ, అలుగువెల్లి తిరుపతిరెడ్డి, కొయ్యడ రమేష్, చొప్పరి సుమన్, వేగోళం శంకర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు సిద్ధతిరుపతి, కంకణాల ఆశాలు, ఆగండ్ల శంకర్,మత్స్య పారిశ్రామిక శాఖ సంఘం మాజీ చైర్మన్ ఉస్తం రవి, కంకణాల తిరుపతి, మత్స్యశాఖ సంఘం డైరెక్టర్ కంకణాల సతీష్, పురం హరికిషన్, మత్స్యశాఖ సంఘం డైరెక్టర్ ఉస్తెం లక్ష్మీ నారాయణ, బుర్ర సురేష్‌గౌడ్ రాల కిరణ్, మాజీ సర్పంచ్ లంక శంకర్, కలువల శ్రీను, తమ్మన వేణి సతీష్, , మల్లారెడ్డి, గడ్డం అంజి , బుర్ర సునీల్, వడాల శేఖర్, పూసాల సాంబమూర్తి, మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, యువతీ, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/గంగాధర : గంగాధర మండలం బూరుగుపల్లిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ పదవ తరగతి (20092010) బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కొడిమ్యాల మండలం నాచుపెల్లిలోని బృందావనం రీసార్ట్‌లో ఘనంగా నిర్వహించారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. సరిగ్గా పద్నాలుగేళ్ల తర్వాత సుమారు 70 మంది విద్యార్థులు ఒకే చోట చేరి జ్ఞాపకాలను పంచుకుంటూ ఎంజాయ్ చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌దివెన దంపతులు పాల్గొనగా వారిని ఘనంగా సత్కరించి ఆశీస్సులు స్వీకరించారు.

## సిఎం సభ విజయవంతం చేయాలి



ప్రజాపక్షం / జైనూర్ : సిఎం సభ విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కె. విశ్వప్రసాద్ రావ్ అన్నారు. ఆదివారం జైనూర్ మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్, బ్లాక్ అధ్యక్షుడు అయ్యూబ్ ఖాన్‌లతో కలిసి పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. సిఎం సభ విజయవంతం చేయాలని పలు సూచనలు చేశారు. గడప గడప కు వెళ్లి ప్రచారం చేసి ఎంపి అభ్యర్థి సుగుణక్కను గెలిపించే దిశగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండల మాజీ వైస్ ఎంపిపి షేక్ రషీద్, కో ఆప్షన్ మెంబర్ ఫెరోజ్ ఖాన్, ఎంపిటిసి అహ్మద్ ఖాన్, నాయకులు షేక్ కయ్యుమ్, యూత్ కాంగ్రెస్ సిర్పూర్ యు మండల అధ్యక్షుడు సుద్దాల ఆనంద్, బుతాలే వెంకటేష్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అక్షయ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవం




ప్రజాపక్షం/చొప్పదండి : చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామంలో గల అక్షయ స్కూల్ కరెస్పాండెంట్ తమ్మిడి కనకరాజు అధ్యక్షతన నిర్వహించిన పాఠశాల 7వ వార్షికోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు విద్యతో పాటు సమాజంలో పనికి వచ్చే పలు విషయాలను నేర్పేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలను అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తమ్మిడి శ్రీమతి, ట్రస్మా మాజీ కోశాధికారి కురుమాచలం రత్నాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో బిజెపి ఇంటింటి ప్రచారం

ప్రజాపక్షం /సుల్తానాబాద్ : భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మున్సిపాలిటీ లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పిలుపు మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ శాస్త్రినగర్ లోని బూత్ నంబర్ 213 బూత్ అధ్యక్షులు భూసారపు సంపత్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ ని అధిక మెజారిటీతో పెద్దపల్లి ఎంపీగా గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ దేశానికి చేసిన సేవలను, కేంద్రం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియపరుస్తూ మూడవ సారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి లో బిజెపి గెలువాలని కోరుతూ.. బిజెపి కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గజభింకర్ పవన్ కుమార్, గుడ్ల వెంకటేష్, బిజెవైఎం కార్యదర్శి బుర్ర సతీష్ గౌడ్, ఉపాధ్యక్షులు పల్లె తిరుపతి, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు మారవేని రమేష్, కార్యదర్శులు పోచంపల్లి ఈశ్వర్, మహిళా బిజెపి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.